# భారతరత్న అవార్డులను రద్దు చేసిన ప్రధాని ఎవరు?

ఏపీపీఎస్సీ గ్రూప్-2 ప్రత్యేకం

**జనరల్ స్టడీస్: ఇండియన్ పాలిటీ**
**భారత ప్రధానమంత్రి, మంత్రి మండలి**

**1. భారత ప్రధానమంత్రి ఏ సందర్భంలో రాజీనామా చేస్తారు?**
ఎ) కోత తీర్మానాన్ని లోక్‌సభ తిరస్కరించినప్పుడు
బి) అవిశ్వాస తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదించినప్పుడు
సి) ధన్యవాద తీర్మానాన్ని లోక్‌సభ తిరస్కరించినప్పుడు
1) ఎ మాత్రమే 2) బి మాత్రమే
3) ఎ, బి మాత్రమే 4) బి, సి మాత్రమే

**2. రాజ్యసభ సభ్యత్వంతో ప్రధానమంత్రులుగా ఎంత మంది విధులు నిర్వర్తించారు?**
1) 2 2) 3 3) 4 4) 5

**3. భారత ప్రధానమంత్రి రాజీనామా పర్యావసానం?**
1) కేంద్ర మంత్రి మండలి మొత్తం రద్దు అవుతుంది
2) కేంద్ర మంత్రి మండలి, లోక్‌సభ రద్దు అవుతుంది
3) కేంద్ర కేబినెట్ మాత్రమే రద్దవుతుంది
4) కేంద్ర కేబినెట్, లోక్‌సభ రద్దవుతుంది

**4. భారత ప్రధానమంత్రిని 'సమానుల్లో ప్రథముడు' (Primus inter pares) అని వ్యాఖ్యానించింది ఎవరు?**
1) థామస్ మన్రో 2) రామ్ సెమ్యూర్
3) లార్డ్ మోర్లే 4) ఐవర్ జెన్నింగ్స్

**5. ప్రధానమంత్రి, మంత్రి మండలి సమష్టిగా ఎవరికి బాధ్యత వహిస్తుంది?**
1) పార్లమెంట్ 2) లోక్‌సభ
3) రాష్ట్రపతి 4) పైవన్నీ

**6. కింది వాటిలో ఏ తీర్మానం ప్రవేశపెట్టడానికి 50 మంది లోక్‌సభ సభ్యుల మద్దతు అవసరం లేదు?**
1) అవిశ్వాస తీర్మానం
2) స్పీకర్ తొలగింపు తీర్మానం
3) విశ్వాస తీర్మానం
4) వాయిదా తీర్మానం

**7. ఏదైనా ప్రత్యేక అంశంపై సభ దృష్టిని మళ్లించడానికి చిన్న పార్టీలకు ఉండే అవకాశం ఏది?**
1) వాయిదా తీర్మానం
2) సావధాన తీర్మానం
3) అభిశంసన తీర్మానం
4) అవిశ్వాస తీర్మానం

**8. భారత ప్రధానమంత్రి రాజ్యసభ సభ్యుడు అయినప్పుడు తమ ప్రభుత్వానికి...?**
1) లోక్‌సభలో మెజారిటీ ఉంటే సరిపోతుంది
2) ఉభయ సభల్లో మెజారిటీ ఉండాలి
3) పార్లమెంట్‌లో సమష్టిగా మెజారిటీ ఉండాలి
4) పైవన్నీ సరైనవే

**9. కేంద్రంలో కింది వాటిలో దేన్ని 'సమాంతర ప్రభుత్వం' అని అంటారు?**
1) కేంద్ర కేబినెట్
2) ఆర్థిక వ్యవహారాల కమిటీ
3) ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో)
4) కేంద్ర మంత్రి మండలి

**10. మంత్రి మండలి సంఖ్యపై పరిమితి విధించిన 91వ రాజ్యాంగ సవరణ చట్టం దేనికి వర్తిస్తుంది?**
1) కేంద్ర మంత్రివర్గం
2) రాష్ట్ర మంత్రివర్గం
3) పై రెండింటిలో దేనికీ వర్తించదు
4) పై రెండింటికీ వర్తిస్తుంది

**11. సభలో ఒక సభ్యుడి ప్రసంగాన్ని ఆపివేయాలని చెప్పి, మరో సభ్యుడు మాట్లాడటానికి సభాధ్యక్షుడు అనుమతించడాన్ని ఏమంటారు?**
1) గిలిటనింగ్ ది ఫ్లోర్
2) క్రాసింగ్ ది ఫ్లోర్ 3) ఈల్డింగ్ ది ఫ్లోర్
4) రూలింగ్ ది ఫ్లోర్

**12. కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టడానికి అవకాశం కల్పిస్తున్న ఆర్టికల్ ఏది?**
1) 74 (2) 2) 74 (3)
3) 75 (2) 4) 75 (3)

**13. కేంద్ర కేబినెట్ కమిటీల్లో 3 నుంచి 8 మంది సభ్యులు ఉంటారు. వీరు ఏ విధానంలో పదవులు పొందుతారు?**
1) రాష్ట్రపతి నియమిస్తారు
2) లోక్‌సభ ఎన్నుకుంటుంది
3) మంత్రి మండలి ఎన్నుకుంటుంది
4) ప్రధానమంత్రి నియమిస్తారు

**14. కింది ప్రధానమంత్రుల్లో ఎవరు 'ఉత్తమ పార్లమెంటేరియన్' అవార్డు పొందలేదు?**
1) మన్మోహన్ సింగ్ 2) వాజ్‌పేయి
3) చంద్రశేఖర్ 4) వి.పి. సింగ్

**15. భారత ప్రధానమంత్రిని?**
1) లోక్‌సభ ఎన్నుకుంటుంది
2) పార్లమెంట్ ఎన్నుకుంటుంది
3) రాష్ట్రపతి నియమిస్తారు
4) మెజారిటీ పార్టీ ఎన్నుకుంటుంది

**16. కింది వాటిలో సరికానిది ఏది?**
1) ఇందిరా గాంధీ నాలుగు సార్లు ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు
2) వాజ్‌పేయి మూడు సార్లు ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు
3) మన్మోహన్ సింగ్ రెండు సార్లు ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు
4) రాజీవ్ గాంధీ ఒకేసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు

**17. సోవియెట్ రష్యాతో ఇరవై ఏళ్ల ఒప్పందం చేసుకున్న భారత ప్రధానమంత్రి ఎవరు?**
1) జవహర్‌లాల్ నెహ్రూ
2) ఇందిరా గాంధీ 3) మొరార్జీ దేశాయ్
4) రాజీవ్ గాంధీ

**18. భారత ప్రధాని తన లోక్‌సభ/ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసినప్పుడు ఏమవుతుంది?**
1) ప్రధాని తన పదవి కోల్పోతాడు
2) ఆరు వారాల వరకు పదవిలో ఉండవచ్చు
3) ఆరు నెలల లోపు మళ్లీ పార్లమెంట్ సభ్యత్వం పొందాల్సి ఉంటుంది
4) ఆరు నెలల లోపు తప్పకుండా లోక్‌సభ సభ్యత్వం పొందాలి

**19. రెండు సార్లు తాత్కాలిక ప్రధానమంత్రిని నియమించి, వారితో ప్రమాణ స్వీకారం చేయించింది ఎవరు?**
1) గుల్జారీ లాల్ నందా
2) హెచ్.డి. దేవేగౌడ 3) రాజేంద్రప్రసాద్
4) సర్వేపల్లి రాధాకృష్ణన్

**20. రాజీవ్ గాంధీ ప్రభుత్వం చేసిన 'ముస్లిం మహిళ విడాకుల రక్షణ చట్టం'కు నిరసనగా 1986లో రాజీనామా చేసిన కేంద్ర మంత్రి ఎవరు?**
1) గులాం నబీ ఆజాద్ 2) జాఫర్ షరీఫ్
3) ఆరిఫ్ మహమ్మద్ ఖాన్
4) రహమాన్ ఖాన్

**21. కింది వాటిలో సరికాని వాక్యం ఏది?**
1) 1963లో తొలిసారిగా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు
2) 1990లో తొలిసారిగా లోక్‌సభలో ప్రభుత్వంపై ప్రవేశపెట్టిన విశ్వాస తీర్మానం తిరస్కరణకు గురైంది
3) 2010లో తొలిసారిగా కోత తీర్మానంపై ఓటింగ్ జరిగింది
4) 1977లో తొలిసారిగా కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడింది

**22. కేంద్రంలో ఏర్పడిన వివిధ సంకీర్ణ ప్రభుత్వాలకు సంబంధించి సరైంది ఏది?**
ఎ) వి.పి. సింగ్ (1989) – నేషనల్ ఫ్రంట్
బి) హెచ్.డి. దేవేగౌడ (1996) – డెమొక్రటిక్ ఫ్రంట్
సి) ఐ.కె. గుజ్రాల్ (1997)– యునైటెడ్ ఫ్రంట్
1) ఎ, బి 2) బి, సి
3) సి, ఎ 4) ఎ, బి, సి

**23. 1983లో కన్యాకుమారి నుంచి ఢిల్లీ వరకు 4260 కి.మీ. పాదయాత్ర చేపట్టి, తర్వాతి కాలంలో ప్రధానమంత్రి పదవి చేపట్టినవారు?**
1) వి.పి. సింగ్ 2) చంద్రశేఖర్
3) హెచ్.డి. దేవేగౌడ 4) ఐ.కె. గుజ్రాల్

**24. ఇందిరా గాంధీ అధ్యక్షతన అలీన విధాన సమావేశం భారత్‌లో ఎప్పుడు జరిగింది?**
1) 1981 2) 1982
3) 1983 4) 1984

**25. కేంద్రంలోని వివిధ మంత్రిత్వ శాఖలకు పని చేసిన మొట్టమొదటి మంత్రులకు సంబంధించి సరికానిది ఏది?**
1) మైనారిటీ వ్యవహారాల శాఖ – ఎ.ఆర్. అంతులే
2) గిరిజన సంక్షేమ శాఖ– జుయల్ ఓరమ్
3) ప్రవాస భారతీయుల వ్యవహారాల శాఖ – మాధవరావ్ సింధియా
4) పంచాయతీరాజ్ శాఖ – మణిశంకర్ అయ్యర్

**26. కేంద్ర మంత్రి మండలి భారత రాష్ట్రపతికి ఇచ్చిన సలహాను..?**
1) సుప్రీంకోర్టులో మాత్రమే సవాలు చేయాలి
2) సుప్రీంకోర్టు, హైకోర్టుల్లో సవాలు చేయవచ్చు
3) దేశంలో ఏ కోర్టులోనైనా సవాలు చేయవచ్చు
4) దేశంలోని ఏ కోర్టులోనూ సవాలు చేయరాదు

**27. ప్రధానమంత్రి నియామకంలో భారత రాష్ట్రపతి తొలిసారి తన విచక్షణాధికారాన్ని ఎప్పుడు వినియోగించారు?**
1) 1977 2) 1979
3) 1984 4) 1989

**28. ప్రధానమంత్రి, ఉప ప్రధాని పదవులు నిర్వర్తించినవారు?**
1) మొరార్జీ దేశాయ్, వి.పి. సింగ్
2) మొరార్జీ దేశాయ్, చరణ్ సింగ్
3) మొరార్జీ దేశాయ్, చంద్రశేఖర్
4) మొరార్జీ దేశాయ్, ఐ.కె. గుజ్రాల్

**29. 'భారత ప్రధానమంత్రి రాష్ట్రపతికి ప్రధాన సలహాదారు' అని తెలిపే ఆర్టికల్ ఏది?**
1) 74 (1) 2) 75 (1)
3) 74 (2) 4) 75 (2)

**30. కేంద్రంలో మొట్టమొదటి కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మొరార్జీ దేశాయ్‌తో ప్రధానిగా ఎవరు ప్రమాణ స్వీకారం చేయించారు?**
1) ఫక్రుద్దీన్ అలీ అహ్మద్
2) బి.డి. జట్టి 3) నీలం సంజీవరెడ్డి
4) హిదయతుల్లా

**31. కింది వాటిలో ప్రధానమంత్రి, మంత్రి మండలికి సంబంధించి సరికాని జత ఏది?**
1) ఆర్టికల్– 75 (1)– నియామకం
2) ఆర్టికల్– 75 (2)– జీతభత్యాలు
3) ఆర్టికల్– 75 (4)– ప్రమాణ స్వీకారం
4) ఆర్టికల్– 75 (5)– అర్హతలు

**32. 'సెయింట్ కిట్స్' ఫోర్జరీ కేసులో ఆరోపణలు ఎదుర్కొన్న భారత ప్రధాని ఎవరు?**
1) రాజీవ్ గాంధీ
2) ఇందిరా గాంధీ 3) వి.పి. సింగ్
4) పి.వి. నరసింహారావు

**33. ఏ ప్రధానమంత్రి తన పదవీ కాలంలో ఒక్కసారి కూడా పార్లమెంట్‌లో అడుగుపెట్టలేదు?**
1) చంద్రశేఖర్ 2) వి.పి. సింగ్
3) చరణ్ సింగ్ 4) ఐ.కె. గుజ్రాల్

**34. మైనారిటీ ప్రభుత్వాన్ని అయిదేళ్లు (1991–1996) నడిపిన ప్రధానిగా పి.వి. నరసింహారావు ఘనత వహించారు. మైనారిటీ ప్రభుత్వం అంటే?**
1) లోక్‌సభలో సాధారణ మెజారిటీ లేని ప్రభుత్వం
2) పార్లమెంట్‌లో సాధారణ మెజారిటీ లేని ప్రభుత్వం
3) లోక్‌సభలో 2/3 వంతు మెజారిటీ లేని ప్రభుత్వం
4) పార్లమెంట్‌లో 2/3 వంతు మెజారిటీ లేని ప్రభుత్వం

**35. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఇప్పటి వరకు ఎన్ని సార్లు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది?**
1) 2 2) 3 3) 4 4) 5

**36. వెనుకబడిన వర్గాల స్థితిగతుల అధ్యయనం కోసం బి.పి. మండల్ కమిషన్‌ను ఏ ప్రధానమంత్రి నియమించారు?**
1) రాజీవ్ గాంధీ 2) వి.పి. సింగ్
3) మొరార్జీ దేశాయ్
4) పి.వి. నరసింహారావు

**37. కింది నినాదాల్లో సరికానిది ఏది?**
1) గరీబీ హఠావో– ఇందిరా గాంధీ
2) బికారీ హఠావో – వి.పి. సింగ్
3) జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ – అటల్ బిహారి వాజ్‌పేయి
4) దేశ్ బచావో, దేశ్ బనావో – పి.వి. నరసింహారావు

**38. లోక్‌సభ, అసెంబ్లీల్లో మహిళలకు మూడో వంతు సీట్లు రిజర్వ్ చేసే 'మహిళా రిజర్వేషన్ బిల్లు'ను తొలిసారిగా ఎవరు ప్రధానిగా ఉన్నప్పుడు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు?**
1) హెచ్.డి. దేవేగౌడ
2) ఐ.కె. గుజ్రాల్ 3) వాజ్‌పేయి
4) మన్మోహన్ సింగ్

**39. 1989లో దేవీలాల్ ఉప ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేయడాన్ని సుప్రీంకోర్టు ఏ కేసులో సమర్థించింది?**
1) బ్రిజేష్ వర్మ Vs దేవీలాల్
2) కపూర్ Vs దేవీలాల్
3) కె.ఎం. శర్మ Vs దేవీలాల్
4) ఎ.ఎస్. ఆనంద్ Vs దేవీలాల్

**40. రెండు సార్లు ఉప ప్రధానిగా ఎవరు పనిచేశారు?**
1) మొరార్జీ దేశాయ్ 2) వై.బి. చవాన్
3) దేవీలాల్ 4) ఎల్.కె. అద్వానీ

**41. సివిల్ సర్వీసెస్ ఉద్యోగిగా కొంత కాలం విధులు నిర్వర్తించిన భారత ప్రధానమంత్రి ఎవరు?**
1) మొరార్జీ దేశాయ్
2) చరణ్ సింగ్ 3) ఐ.కె. గుజ్రాల్
4) పైవారెవరూ కాదు

**42. భారత ప్రధానమంత్రికి సంబంధించి సరికానిది ఏది?**
1) రాష్ట్రపతి నియమిస్తారు
2) రాజీనామా పత్రాన్ని రాష్ట్రపతికి సమర్పించాలి
3) రాష్ట్రపతి ప్రమాణ స్వీకారం చేయిస్తారు
4) జీతభత్యాలను రాష్ట్రపతి నిర్ణయిస్తారు

**43. భారతరత్న అవార్డులను రద్దు చేసిన ప్రధాని ఎవరు?**
1) మొరార్జీ దేశాయ్ 2) ఇందిరా గాంధీ
3) వి.పి. సింగ్ 4) చరణ్ సింగ్

**44. కింది వాటిలో రాజ్యాంగబద్ధమైంది ఏది?**
1) కేబినెట్ కమిటీలు
2) ఉప ప్రధానమంత్రి పదవి
3) పార్లమెంట్ కార్యదర్శి
4) భారత సంఘటిత నిధి

**45. రెండు అవిశ్వాస తీర్మానాల మధ్య ఎంత కాలవ్యవధి ఉండాలి?**
1) ఆరు వారాలు 2) మూడు నెలలు
3) ఆరు నెలలు 4) కాల పరిమితి లేదు

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1) 4 | 2) 3 | 3) 1 | 4) 3 | 5) 2 |
| 6) 3 | 7) 2 | 8) 1 | 9) 3 | 10) 4 |
| 11) 3 | 12) 4 | 13) 4 | 14) 4 | 15) 3 |
| 16) 4 | 17) 2 | 18) 3 | 19) 4 | 20) 3 |
| 21) 3 | 22) 3 | 23) 2 | 24) 3 | 25) 3 |
| 26) 4 | 27) 2 | 28) 2 | 29) 1 | 30) 2 |
| 31) 2 | 32) 4 | 33) 3 | 34) 1 | 35) 3 |
| 36) 3 | 37) 2 | 38) 1 | 39) 3 | 40) 3 |
| 41) 1 | 42) 4 | 43) 1 | 44) 4 | 45) 3 |